Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
25-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 15

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్..

ప్రజా విజయోత్సవాలపై అధిష్ఠానంతో చర్చ
మంత్రివర్గ విస్తరణపైనా.. తెలంగాణ తల్లి విగ్రహం
ఆవిష్కరణకు సోనియా, రాహుల్‌కు ఆహ్వానం

హైదరాబాద్, సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టి డిసెంబరు 7 నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఏఐసీసీ

మిగతా 2లో

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

భారతీయ సంస్కృతి ప్రాభవానికిదో నిదర్శనం: మోదీ

న్యూఢిల్లీ, నవంబరు 24: భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత ఒక్క తాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి మేధోమథనం చేస్తే కచ్చితంగా త్వరితగతిన అభివృద్ధి సాధ్యపడుతుందని నొక్కిచెప్పారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్‌లో మోదీ ప్రసంగించారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని జనవరి 11, 12 తేదీల్లో ఢిల్లీలోని భారత మండపంలో నిర్వహించనున్న



# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

ప్లాంట్ పేరిట రైతుల భూములు దోచేశారు.. ప్రజల ఆస్తులు లాక్కుని సొంత ఆస్తిలా

ధర్మంతోనే అస్తిత్వం
ఏకత్వ భావన అవసరం
ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్
కొన్ని శక్తులు అభివృద్ధిని చూసి
తట్టుకోలేకపోతున్నాయి: కిషన్‌రెడ్డి
ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్

హైదరాబాద్,:సమాజానికి ధర్మబద్ధమైన విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆరెస్సెస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. భారతదేశంలో ధర్మం విజ్ఞానభరితమైందని, మరి విజ్ఞానం ధర్మసమ్మతమా, కాదా అని ఆలోచించాలని సూచించారు. ఆదివారం శిల్పకళా వేదికలో 'లోక్‌మంథన్ భాగ్యనగర్ 2024' ముగింపు కార్యక్రమంలో భాగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకం, సృష్టి, ధర్మం సనాతనమని, ఇవి కలిసే నడుస్తాయని, ప్రళయం వరకు ఉంటాయన్నారు. ఇవి కలిసి ఉంటేనే అస్తిత్వం కొనసాగుతుందన్నారు. ఏకత్వ భావన వుంటే అంతా మనదేనన్న భావన వస్తుందని చెప్పారు. మనం ధర్మం పేరుతో చాలా అధర్మాలు చేశామని, స్వార్థం పెరిగిపోయిందని, అందుకే దుర్బలులుగా మారిపోయామన్నారు. మనం సమాజాన్ని మనం సరిచేసే ప్రక్రియ కొనసాగకపోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.


- మిగతా 3వ పేజీలో

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా?



చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు?
మూడు త్రైమాసికాలుగా బకాయిలు పెట్టడం భావ్యమా?
ఫీజులు కట్టకపోతే కాలేజీలకు రానివ్వడం లేదు
చదువు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు
ఫీజు కట్టలేక ఓ విద్యార్థి పనులకు వెళ్తుండటం నన్ను కలచివేసింది
విద్యార్థులపై కక్షకట్టినట్టు వ్యవహరిస్తుండటం సరికాదు
కూటమి పాలనలో విద్యతో పాటు అన్ని రంగాల్లో తిరోగమనం
ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా అన్నీ రద్దే
మా ప్రభుత్వ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తి కాగానే తల్లుల ఖాతాలో నగదు జమ
విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకే రూ.18 వేల కోట్లు ఇచ్చాం

- మిగతా 2వ పేజీలో




# పార్లమెంటు ముందుకు 16 బిల్లులు!

వీటిలో వక్ఫ్(సవరణ) కూడా..
జమిలి బిల్లునూ చేర్చే అవకాశం
నేటి నుంచి శీతాకాల సమావేశాలు
బీజేపీలో 'మహా' ఉత్సాహం

న్యూఢిల్లీ, పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేసింది. అందులో వక్ఫ్ (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) సహా కీలక బిల్లులు ఉన్నాయి. సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న

2లో

# 9 రోజుల వేడుక



డిసెంబరు 1 నుంచి 9 వరకు.. రాష్ట్రమంతా ప్రజాపాలన విజయోత్సవాలు
ఏడాది పాలన సందర్భంగా సర్కారు సంబరాలు
పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
పెద్దపల్లిలో యువతతో సీఎం రేవంత్‌రెడ్డి సభ
గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు
26 నియోజకవర్గాల్లో గురుకులాలకు శ్రీకారం
గోషామహల్లో ఉస్మానియా ఆస్పత్రికి భూమిపూజ
కేబీఆర్ పార్కు చుట్టూ కూడళ్ల అభివృద్ధికి..
దామరచర్లలో విద్యుత్తు కేంద్రం ప్రారంభం

హైదరాబాద్, : రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ వ్యాప్తంగా డిసెంబరు 1 నుంచి 9 వరకు ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఉత్సవాల్లో భాగంగా కీలకమైన పలు అభివృద్ధి పనులకు

2లో



# జామా మసీదు సర్వేలో ఉద్రిక్తత

- పోలీసుల కాల్పుల్లో ముగ్గురు మృతి
- తొలుత రాళ్లు రువ్విన ఆందోళనకారులు
- ఎయిర్ పిస్టళ్లతో దుండగుల కాల్పులు
- దాంతో బాష్పవాయు ప్రయోగం.. లాఠీచార్జి
- ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఘటన
- అక్కడ హరిహర దేవాలయం ఉండేది

లఖ్‌నవూ, నవంబరు 24: ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో షాహీ జామా మసీదు సర్వే సందర్భంగా ఆదివారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు బాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. లాఠీచార్జి చేశారు. ఈ ఘటనల్లో ముగ్గురు ఆందోళనకారులు మృతిచెందగా.. 30 మంది




# పార్లమెంటు ముందుకు 16 బిల్లులు!

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఉభయ సభల్లోని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఆ 16 బిల్లులకు సంబంధించిన వివరాలను అన్ని పార్టీల నేతలకు అందించారు. అయితే, మరికొన్ని బిల్లులను కూడా ప్రవేశపెట్టాలని కొందరు సభ్యులు కోరినట్టు తెలిసింది. అలాగే, కేంద్రం మరికొన్ని బిల్లులను ప్రవేశ పెట్టే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపుతో జోష్‌లో ఉన్న ఎన్డీయే జమిలి ఎన్నికలపైనా కసరత్తు చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే, ఈ సమావేశాల్లోనే ఆ బిల్లు పెడతారా? లేదా తదుపరి సమావేశాల వరకు నిరీక్షిస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. అఖిలపక్ష సమావేశానికి 30 రాజకీయ పార్టీలకు చెందిన 42 మంది నేతలు హాజరయ్యారు. డిసెంబరు 20వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయి. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబరు 26న పార్లమెంటు సమావేశాలు జరగవని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆ రోజున పాత పార్లమెంట్ భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లు, గోవా అసెంబ్లీలో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్నిర్మాణం బిల్లు, ది బిల్స్ ఆఫ్ లాడింగ్ బిల్లు, ది క్యారేజ్ ఆఫ్ గూడ్స్ బై సీ బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, ముసల్మాన్ వక్ఫ్(రద్దు) బిల్లు, వక్ఫ్(సవరణ) బిల్లు, చమురు క్షేత్రాల(నియంత్రణ, అభివృద్ధి) సవరణ బిల్లు, బాయిలర్స్ బిల్లు, రాష్ట్రీయ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు, పంజాబ్ కోర్టుల(సవరణ) బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లు. అదానీ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించాలని కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అదానీ లంచాలపై అమెరికాలో కేసు నమోదు చేయడం విపక్షాలకు అస్త్రంగా మారింది. అలాగే మణిపూర్ హింస, ప్రాణాంతకంగా మారిన వాయు కాలుష్యం తదితర అంశాలపై అధికార పార్టీని ఇరుకున పెట్టాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. అఖిలపక్ష సమావేశంలోనూ అదానీ వ్యవహారంపై చర్చ జరగాలని కోరినట్టు కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మీడియాకు తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికలపైనా పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని శివేసన ఎంపీ సంజయ్ రౌత్ ఆరోపించారు. దేశంలోనే మినీ ఇండియా పోరుగా పిలిచిన మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయాన్ని నమోదు చేసుకోవడం పార్లమెంట్ సమావేశాల ముందు బీజేపీలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఇటీవలే హర్యానా గెలుపు, ఇప్పుడు మహారాష్ట్ర విజయం బీజేపీకి తిరుగులేని ఉత్సాహాన్ని ఇచ్చాయి. దీంతో పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ మరింత దూకుడును ప్రదర్శించే అవకాశం ఉంది. ప్రధాని మోదీ నేతృత్వంలో మరిన్ని కొత్త నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిసింది. జమిలి ఎన్నికలపైనా ఉభయ సభల్లో చర్చ జరగనుందని సమాచారం. కాగా, వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్ సంయుక్త కమిటీ ఈ నెల 29న తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది. కమిటీలోని విపక్ష సభ్యులు తమకు మరికొంత సమయం కావాలని అడిగే అవకాశం ఉంది.

# 9 రోజుల వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 9 రోజుల పాటు జరిగే సంబరాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కీలక భూమికగా ఉండేలా కార్యాచరణను రూపొందిస్తోంది. ఈ మేరకు శాఖలవారీగా ఒకటో తేదీ నుంచి వరుసగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సమీకృత గురుకుల పాఠశాల సముదాయాల భవనాలకు భూమి పూజ నిర్వహిస్తారు. ఇప్పటికే 28 నియోజకవర్గాల్లో ఈ భవనాల పనులు మొదలయ్యాయి. మరో 26 నియోజకవర్గాల పరిధిలో సమీకృత గురుకులాలలను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసింది. ప్రజాపాలన విజయోత్సవాల్లో వీటికి శంకుస్థాపన చేయనున్నారు. ఒకటో తేదీ నుంచి 7 వరకు అన్ని గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహిస్తుంది. డిసెంబరు 4న పెద్దపల్లిలో యువతతో విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. గ్రూప్-4 ఉద్యోగాలు సాధించిన వారికి ఈ సభలో నియామకపత్రాలను అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 16 కొత్త నర్సింగ్ కాలేజీలతో పాటు, 28 పారా మెడికల్ కాలేజీలను నెలకొల్పనున్నారు. వీటితో పాటు కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాకో ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వీరిని వాలంటీర్లుగా నియమిస్తారు. అలాగే గోషామహల్‌లో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి భూమి పూజ చేస్తారు. ఆరంఘర్-జూపార్క్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించనున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయిన ఆరు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభిస్తారు. కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్లను ప్రారంభిస్తారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్..

(మొదటి పేజీ తరువాయి)

పెద్దలను ఆయన కలవనున్నారు. ప్రజాపాలన విజయోత్సవాల గురించి తెలపడంతోపాటు ఢిల్లీ పెద్దలను ఈ ఉత్సవాలకు ఆహ్వానించనున్నట్టు తెలిసింది. అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ రేవంత్ భేటీ కానున్నారు. అధికారం చేపట్టి ఏడాది అవుతున్నా.. మంత్రివర్గంలో ఇంకా 6 స్థానాలు ఖాళీగానే ఉన్న నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణపై రాహుల్‌తో చర్చించనున్నట్టు సమాచారం.ఇక సచివాలయంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహాన్ని.. డిసెంబర్ 9న ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించనున్నట్టు సమాచారం. ఇటు ఖాళీగా ఉన్న కొన్ని కార్పొరేషన్ పదవుల భర్తీతోపాటు 'కులగణన' పైనా అధిష్ఠానంతో చర్చించనున్నారు. ఇదిలాఉండగా.. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కుటుంబ ఫంక్షన్‌లో సీఎం పాల్గొనున్నట్టు తెలిసింది.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా?



అమరావతి: 'రాష్ట్రంలో మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను చెల్లించక పోవడంతో విద్యార్థులు చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. ప్రకాశం జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక.. పనులకు వెళుతున్న ఓ విద్యార్థి దీనావస్థ నాకు వేదన కలిగించింది. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతారా?' అని చంద్రబాబు ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. తక్షణమే అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంటుతోపాటు వసతి దీవెన డబ్బులు కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిల్లల చదువులను దెబ్బతీసే చంద్రబాబు నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఫీజులు కట్టకపోతే కాలేజీలకు రానివ్వడం లేదని, చదువు పూర్తి చేసిన వారు బకాయిలు కడితేగానీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా 11 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని తెలిపారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. చంద్రబాబు కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించక పోవడంతో వారు చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. చంద్రబాబు వారిపై కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు.

చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యా రంగాన్ని దారుణంగా దెబ్బ తీశారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు%-%నేడు.. ఇలా అన్నింటినీ రద్దు చేసి, 1%-%12 వ తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను దెబ్బ తీశారు. వసతి దీవెన, విద్యా దీవెన నిలిపేసి.. డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్న వారినీ తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తి కాగానే తల్లుల ఖాతాలో నగదు జమ చేసే వాళ్లం. ఇలా గత విద్యా సంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకు రూ.12,609 కోట్లు ఒక్క విద్యా దీవెనకే ఖర్చు చేశాం. తల రాతలను మార్చేది చదువులు మాత్రమేనని గట్టిగా నమ్ముతూ వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ రెండు (విద్యా దీవెన, వసతి దీవెన) పథకాలకే రూ.18 వేల కోట్ల వరకు ఖర్చు చేశాం. ఎన్నికల కోడ్ కారణంగా జనవరి%-%మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీల వారు ఈసీకి ఫిర్యాదు చేశారు. పోనీ, ఎన్నికలు అయిన తర్వాత వీళ్లు జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీ లేదు. అప్పటి నుంచి ఒక్క పైసా కూడా చెల్లించడం లేదు. ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన పరిస్థితి కూడా అంతే. తర్వాత ఏప్రిల త్రైమాసికాలకు సంబంధించి ఫీజుల చెల్లింపులో ఎలాంటి అడుగూ ముందుకు పడటం లేదు. ఇప్పుడు అక్టోబర్%-%డిసెంబర్ త్రైమాసికం కూడా సగం గడిచి పోయింది. దీంతో కలుపుకుంటే సుమారు రూ.2,800 కోట్లకుపైగా ఫీజులు రీయింబర్స్ చేయాల్సి ఉంది. మరో రూ.1,100 కోట్లు లాడ్జింగ్, బోర్డింగ్ ఖర్చుల కింద వసతి దీవెన బకాయిలు కూడా ఉన్నాయి. మొత్తంగా బకాయిలు పెట్టిన డబ్బులు డిసెంబర్ నాటికి రూ.3,900 కోట్లకు చేరుకుంటాయి. కానీ, ఈ ప్రభుత్వం తీరు చూస్తే మాటలేమో కోటలు దాటుతున్నాయి.. కాళ్లేమో గడప కూడా దాటడం లేదు. ఫీజులు కట్టకపోతే కాలేజీలకు రానివ్వడం లేదు. చదువులు పూర్తి చేసిన వారికి బకాయిలు కడితేగానీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఇలా 11 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. చేసేదిలేక తల్లిదండ్రులు అప్పులు చేయడమో, వాటిని తీర్చలేక ఆస్తులు అమ్ముకోముడమో చేయాల్సి వస్తోంది. ఏదారీ లేని వారు తమ పిల్లలను పనులకు తీసుకెళ్తున్నారు. చదువులకు నిలయమైన ఏపీలో దౌర్భాగ్యకర పరిస్థితులు ఇలా ఉన్నాయి.కూటమి ప్రభుత్వం వచ్చాక ఇసుక స్కాం, లిక్కర్ స్కాం, పేకాట క్లబ్బులు, మాఫియా సామ్రాజ్యాలు, ప్రైవేటీకరణ ముసుగులో స్కాములు చేస్తూ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ పోర్టులను దోచిపెట్టడాలు తప్ప పిల్లల చదువుల మీద శ్రద్ధ లేకుండా పోయింది. వెంటనే అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.


# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు కణాలు, జడత్వమని మాట్లాడారని, ఇప్పుడు చైతన్యమని అంటున్నారని భాగవత్ పేర్కొన్నారు. కానీ చైతన్యం అన్న అనుభూతి భారతీయుల వద్ద ఎప్పటి నుంచో ఉందని చెప్పారు. దీన్ని మరిచిపోయామని, ఈ విస్మృతి నుంచి బయటపడాలని సూచించారు. అడవుల్లో ఉండే వనవాసీలు వాటికి ధర్మకర్తలని, వాటిని సంరక్షిస్తారని, ధర్మంగా వ్యవహరిస్తారని కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మనదేశంలో వనవాసీల పట్ల పురాతనకాలం నుంచీ వివక్ష లేదన్నారు. తమిళనాడులో కొన్ని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రాల్లో వనవాసీలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని చెప్పారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ అని అంటున్నా, మన మనసుల్లో మాత్రం భారతీయులమే అన్న భావన ఎప్పటి నుంచో ఉందన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, లోక్‌మంథన్ ఆహ్వాన సంఘం చైర్మన్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో ఆధ్యాత్మికత పెంపొందడంతో పాటు అభివృద్ధిని కొన్ని శక్తులు సహించలేకపోతున్నాయన్నారు. అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశంలో కుటుంబ వ్యవస్థ కుప్పకూలుతున్న తరుణంలో లోక్‌మంథన్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 'ధర్మంగా, తాత్వికంగా మనం గెలిచామ'ని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై భాగవత్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. నిన్న, మొన్న ఎన్నికలు జరిగాయి కదా అని ఆయన చమత్కరిస్తూ ఓటమిని జీర్ణించుకోలేనివారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేవుడి గురించి తెలిసిన వారు, తెలియని వారు కొంతమంది ఏళ్ల తరబడి పోరాటాలు చేసి అలసిపోయారని వ్యాఖ్యానించారు. 'బయటి నుంచి ప్రశ్నించేవారికి సమాధానం ఇచ్చే ఆట మనకు వద్దు. అలాంటి వారికి మనమెందుకు జవాబివ్వాలి? వారి మైదానానికి వెళ్లి వారి నియమాలకు అనుగుణంగా మనమెందుకు కబడ్డీ ఆడాలి? మన మైదానంలోకి ప్రపంచాన్ని తీసుకురావాలి. ఇదీ మన లక్ష్యం' అని భాగవత్ అన్నారు. హైదరాబాద్ సిటీ: శిల్పారామంలో వైవిధ్యభరితమైన కళా ప్రదర్శనలతో నాలుగు రోజుల పాటు సాగిన లోక్‌మంథన్ ఆదివారం ముగిసింది. చివరిరోజు సంప్రదాయ వేదిక వద్ద తెలుగు రాష్ట్రాల కళారూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యాంఫీథియేటర్‌లో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఛత్తీసగఢ్ కళాకారులు 75కు పైగా వాయిద్యాలతో దేశభక్తి గీతాలు, జానపద గేయాలను ఆలపించారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)



'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో దాదాపు 2వేల మంది యువత పాల్గొంటారని తెలిపారు. లక్ష మంది యువతను రాజకీయాలతో అనుసంధానం చేయడానికి దేశవ్యాప్తంగా అనేక ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం విజయవంతమైందని, దీనికింద కేవలం ఐదు నెలల్లోనే దేశం వంద కోట్ల మొక్కలను నాటిందని అన్నారు. గయానా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. విదేశాల్లో భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో, ప్రచారం చేయడంలో ఆ దేశంలోని భారత సంతతి పౌరులతో పాటు ఇర్ఫాన్ అలీ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. 'స్లొవేకియాలో కూడా మన సంస్కృతిని పరిరక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్కడ మన ఉపనిషత్తులను తొలిసారిగా స్లొవాక్ భాషలోకి అనువదించారు. ఇవన్నీ ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రాభవానికి ప్రతిబింబాలు' అని ప్రధాని పేర్కొన్నారు.

# జామా మసీదు సర్వేలో ఉద్రిక్తత



(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు గాయపడ్డారు. షాహీ జామా మసీదు ప్రాంతంలో హరిహర ఆలయం ఉండేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు న్యాయవాది విష్ణుశంకర్ జైన్(జ్ఞానవాపి కేసులో హిందువుల తరఫు లాయర్) స్థానిక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 1529లో ఆలయాన్ని కూల్చిన మొఘల్ చక్రవర్తి బాబర్.. ఇక్కడ షాహీ జామా మసీదును నిర్మించినట్లు కోర్టుకు వెల్లడించారు. మొఘలుల కాలం నాటి పుస్తకాలు 'బాబర్ నామా', 'ఆయినే-ఇ-అక్బర్'ను ఆధారాలుగా చూపించారు. ఈ కేసులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జామా మసీదు కమిటీ, సంభాల్ జిల్లా కలెక్టర్‌ను ప్రతివాదులుగా చేర్చారు. జామా మసీదు కమిటీ 1991 నాటి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను, చట్టాన్ని ఉటంకిస్తూ.. 1947 నుంచి ప్రార్థన మందిరాలు ఎలా ఉన్నాయో.. అలాగే ఉంచాలనే ఆదేశాలున్నాయంటూ వాదనలను వినిపించింది. వాదోపవాదాలు, పూర్వాపరాలను పరిశీలించిన కోర్టు.. మంగళవారం అడ్వొకేట్ కమిషనర్ సమక్షంలో మసీదు సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. జిల్లా యంత్రాంగం శనివారం నుంచే సర్వేకు ఏర్పాట్లు చేసింది. ఆదివారం ఉదయం 7 గంటల తర్వాత అధికారులు ఆ మసీదు వద్దే సర్వే ప్రారంభించారు. ఈలోగా సర్వేను నిలిపివేయాలని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ పలువురు ఆందోళనకారులు మసీదు వెలుపల గుమికూడారు. అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించగా.. ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. అక్కడే ఉన్న వాహనాలకు నిప్పుపెట్టారు. "దుండగులు ఎయిర్ పిస్టళ్లతో కాల్పులు జరిపారు. రాళ్లదాడిలోనూ మరికొందరు పోలీసులు గాయపడ్డారు. మొత్తం 30 మంది పోలీసులకు గాయాలయ్యాయి" అని సంభాల్ ఎస్పీ కృష్ణకుమార్ విష్ణోయ్ వెల్లడించారు. పోలీసులు లాఠీచార్జ్ చేసి, బాష్పవాయు గోళాలను, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారని చెప్పారు. ఈ ఘటనల్లో ముగ్గురు ఆందోళనకారులు చనిపోయారని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు మహిళలు సహా.. 10 మంది ఆందోళనకారులను అరెస్టు చేశారు. కాగా, ఈ ఘటనను ఎసపీ చీఫ్ అఖిలేశ్ ఖండించారు. సర్వేను ఆయన తప్పుబట్టారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలి.....

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేజ్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, డిపిఓ చంద్రమౌళి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు ఎంసీలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈనెల 29వ తారీకు లోపు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారులందరూ తప్పనిసరిగా సోమవారం సాయంత్రం లోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసినందుకు గాను ఒక్కో డేటా ఎంట్రీ కి ప్రభుత్వం 7 రూపాయలు చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ 5 పని దినాలలో పూర్తి చేయు విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండు షిఫ్టులో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు రెండవ షిఫ్ట్ 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దానికి అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కంప్యూటర్ లను 5 రోజులకు అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తాసిల్దార్లు తమ మండలాల్లో లేదా పక్క మండల లోని కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల ల్యాబ్ లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్ర పరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా సర్వేకు సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలన్నారు.డేటా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. కుటుంబాల వివరాలు అంశాలవారీగా ప్రత్యేక ఫార్మేట్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అంశాల వారిగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. ఒక ఆపరేటర్ కు నిర్దేశించింది న కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# వలస ఆదివాసి ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం: ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములూరు గ్రామంలో ఆదివాసి ప్రజలకు రోటరీ క్లబ్ భద్రాచలం సహకారంతో అశ్వాపురం పోలీసుల అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. వేములూరు, మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు, అయితయ్య గుంపు, సంతోష్ గుంపు, నాగేశ్వరరావు గుంపు, గుండ్ల మడుగు గ్రామాల నుంచి సుమారు 400 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిపుణులైన వైద్యులచే వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరఫున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ-చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదివాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ,యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ వారికి,వైద్య బృందానికి మరియు అశ్వాపురం పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎస్పీ సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మారుమూల గ్రామాలైన మనుబోతులగూడెం మల్లయ్య గుంపు గుత్తి కోయ గ్రామాలను ఎస్పీ సందర్శించారు.

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్గా తీగల గిరిధర్ రెడ్డి

### మెంబర్స్ గా నలుగురు మండల వాసులకు చోటు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డిని నియమించారు.16 మంది సభ్యులలో మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల నాగమల్లు,బిక్కుమల్ల గ్రామానికి చెందిన రామ సహాయం మమతా దేవి,తాళ్ల సింగారం గ్రామానికి చెందిన జటంగి లింగయ్య,లింగంపల్లి గ్రామానికి చెందిన కారింగుల ఏక సాయిలు అవకాశం కల్పించారు.మార్కెట్ చైర్మన్ పదవి రావడం పట్ల ఎమ్మెల్యే మందుల సామెల్ కు,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అభినందనలు తెలిపారు.






# ఘనంగా కొండాపూర్ కాపు, మున్నూరు కాపు 4వ కార్తీక మాస వన భోజన మహోత్సవం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్:** కార్తీక మాసం సందర్భంగా కొండాపూర్ డివిజన్ కుచెందిన కాపు, మున్నూరు కాపు సంఘముకు చెందిన సభ్యులు వారి కుటుంబ సభ్యుల తో కలిసి కార్తీక మాస వనబోజన మహోత్సవంను కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ 8వ బెటాలియన్ లోగల భిక్షపతి ఫంక్షన్ హాలులో నిర్వాహకులు 24వతేదిఆదివారంరోజున ఘనంగా గానిర్వహించారు.మహిళలు , పిల్లలకి సరదా, సరదా క్రీడలు, ఆటపాటల కార్యక్రమము తో విశేషంగా అలరించారు. అనంతరం వారికి బహుమతుల ను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు గా కాపు నాయకులు, ప్రముఖ బిల్డర్, సంఘ సేవకులు మిర్యాల రాఘవరావు వారి తనయుడు ప్రీతంకుమార్ లు హాజరయ్యారు. వారిని సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం లను అందించారు. అనంతరం మిర్యాల రాఘవరావు కార్యక్రమంలో పాల్గొన్న కాపు, మున్నూరు సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రసిస్తమైన కార్తీక మాసం సందర్భంగా శివుని అనుగ్రహం అందరి పైన ఉండి వారి వారి రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మున్నూరు కాపు వారు వ్యవసాయం ప్రధాన మైన వృత్తి చేసే వారని, మహిళా తల్లులు వారిపిల్లలకు మంచి విద్య ను అందించాలని ఒక్క విద్యతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని కాబట్టి విద్యకి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆయన అన్నారు. అలాగే సంఘం కి చెందిన కుటుంబ సభ్యులు సంఘటితంగా ఏర్పడి నేడు 4వ సంవత్సరం కాపు, మున్నూరు కాపు వన భోజన మహోత్సవం ను నిర్వహించడం సంతోషం గా ఉందని ఈ కార్యక్రమము దిగ్విజయంగా నడిపించిన సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లలిత మాజీ ఎమ్మెల్సీ, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్ లతో పాటుగా కాపు,మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కె.శివకుమార్, వెంకట రమణ చరణ్ నాయుడు, వసంత రావు, నాయుడు, ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పటేల్, చంద్ర మౌళి, ఎలెం వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు విజయలక్ష్మి, మాధవి, వాణి, దేవిక,శ్రీదేవి, సిరి, జ్యోతి, చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.



# ఫామ్‌హౌస్‌లో అనుమతులు లేకుండా కట్టడాలు...!!

### నటుడు అలీకి నోటీసులు..!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలపై టాలీవుడ్ కమెడీయన్ అలీకి నోటీసులు అందాయి. వివరాలలోకి వెళితే వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం ఎక్మామిడి పంచాయతీ పరిధిలో సినీ నటుడు అలీ ఫామ్ హౌస్ ఉన్న సంగతి తెలిసిందే.అయితే ఈ ఫామ్ హౌజ్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామ సెక్రెటరీ శోభారాణి నోటీసులు జారీ చేశారు. అక్రమ నిర్మాణాలకు ఈ నెల 5న ఒక నోటీసు ఇవ్వగా..ఆ నోటీసుకు అలీ నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడంతో ఈ నెల 22న మరో నోటీసు ఆలీకి చెందిన వారు ఎవరు అందుబటులో లేకపోవడంతో అక్కడే ఫామ్‌హౌస్‌లో పని చేసే వారికి గ్రామ సెక్రెటరీ శోభారాణి నోటీసులు అందించారు.ఫామ్‌హౌస్ చేపడుతున్న నిర్మాణాలపై వివరణ ఇవ్వాలని ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి ఆయనకు నోటీసులు జారీ చేశారు.నిర్మాణాలు ఆపివేయాలని సూచించారు.ఫామ్‌హౌస్ కు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించి సరైన అనుమతులు పొందాలని సూచించారు.అటు లేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం అలీ పై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మరి నోటీసులపై అలీ స్పందిస్తారో లేదో చూడాలి.

# ఖమ్మంలో ఘనంగా కుమ్మరుల వన మహోత్సవం

### కుమ్మరుల వనమహోత్సవంలో మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురామిరెడ్డి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం నగరం బల్లేపల్లిలో జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ

ప్రజలందరీ సహకరంతోనే తాను ఉన్నతస్థాయికి ఎదుగుతున్నట్లు పేర్కొన్నారు.ప్రజల ఆశీస్సులు దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ వనజీవి రామయ్య కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు దరిపల్లి చంద్రశేఖర్ గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్ నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు చలిగంటి బిక్షమయ్య దరిపల్లి వీరబాబు చలిగంటి శ్రీనివాసరావు మల్లాల రాధాకృష్ణ ఖమ్మంపాటి రమేష్ దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ రాజు సరవయ్య మహేష్ చందు హరీష్ శంకర్ వెంకటేశ్వర్లు వీరబాబు శ్రీకాంత్ శ్రీనివాసరావు వెంకటరమణ వెంకట నారాయణ వెంకటేశ్వరరావు బుచ్చి రాములు చంటి వెంకటేశ్వర్లు వీరా శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి.....


## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, డిపిఓ చంద్రమౌళి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు ఎంసీలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈనెల 29వ తారీకు లోపు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారులందరూ తప్పనిసరిగా సోమవారం సాయంత్రం లోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసినందుకు గాను ఒక్కో డేటా ఎంట్రీ కి ప్రభుత్వం 7 రూపాయలు చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ 5 పని దినాలలో పూర్తి చేయు విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండు షిఫ్టులో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు రెండవ షిఫ్ట్ 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దానికి అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కంప్యూటర్ లను 5 రోజులకు అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తాసిల్దార్లు తమ మండలాల్లో లేదా పక్క మండల లోని కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల ల్యాబ్ లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్ర పరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా సర్వేకు సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలన్నారు.డేటా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. కుటుంబాల వివరాలు అంశాలవారీగా ప్రత్యేక ఫార్మేట్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అంశాల వారిగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. ఒక ఆపరేటర్ కు నిర్దేశించింది న కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ సిఎంను కోరిన ఎమ్మెల్యే

### సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్ ):** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని, వీరుకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరానని, తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:సాయ గౌడ్






**పిట్లం ప్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం ఎస్సై రాజు ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ సాయ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పిట్లం మండలం రాంపూర్(కలాన్) గ్రామంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ....ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మీకు లాటరీ వచ్చిందని మీరు డబ్బులు కట్టాలని మీ నుండి ఓటీపీని తీసుకొని నేరగాళ్లు మీ బ్యాంకులో ఉన్న డబ్బులు మొత్తాన్ని కాజేస్తారని,ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేటప్పుడు సెల్ ఫోన్లు,బంగారు వస్తువులు,డబ్బులు జాగ్రత్తగా ఉంచుకొని నేరగాల్ల బరిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఎవరైనా గ్రామంలో కొత్తవారు సంచరించినట్టు అనిపిస్తే అనుమానం వచ్చిన వెంటనే పిట్లం పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలపాలని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రవిచంద్ర గౌడ్,వెంకా గౌడ్,నాగరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం-భజరంగ్ దళ్ సురక్ష ప్రముఖ్ ముకేష్‌యాదవ్

గండిపేట్(క్రైం మిర్రర్): రక్తదానం ప్రాణదానంతో సమానం అని భజరంగ్ దళ్ సురక్ష ప్రముఖ్ ముకేష్‌యాదవ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో విశ్వహింధూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆర్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఇందులో స్థానిక ప్రాంతాలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున హజరై రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నేతలు మహేందర్, రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలపై నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

## బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలపై నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు బుద్దోల్ బాబు, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్‌రావుల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ విధాన సభలో దినదినాభివృద్ధి చేందుతున్న ప్రసిద్ధిగాంచిన మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని జనాభాకు అనుగుణంగా రహదారుల నిర్వహణ లేదన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పైపులైన్ రోడ్డు పూర్తిగా వాహనాలతో అష్టదిగ్భంధం అవుతుందన్నారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుడా కలనీ శ్రీజ కూడలిలో, సెక్రటేరియట్ కాలనీ రేణుకా ఎల్లమ్మ మందిరం నుంచి లాలమ్మ గార్డెన్ దిలీప్ సూపర్ మార్కెట్ కూడలి వరకూ రహదారి పరిస్థితి అతి దుర్భరంగా తయారైయిందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేనందు వల్ల వాగులై పారుతున్నందన్నారు. ఈ నేపథ్యంలో గతంలో వర్షాకాంలో తవ్విన తవ్వకాలు ప్రజలకు ఇబ్బందులను సృష్టిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిస్తున్నారన్నారు. సాయిరాం కాలనీలో వైన్స్ షాపు మూలంగా అక్కడి ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారన్నారు. మూత్ర విసర్జనలతో అట్టి ప్రాంతం కంపు వాసనలతో ముక్కు మూసుకొని వెళ్ళే పరిస్థితి స్థానికులకు సమస్యలకు ఏర్పడుతున్నాయన్నారు. ఎల్లమ్మ దేవాలయంకు ఎదురుగా 100 మీటర్ల దూరంలోపే సంబంధిత అధికారులు పర్మిషన్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. వెంటనే వైన్స్ షాపు తరలించాలని లేదంటే రాబోయే కాలంలో ప్రజల మద్దతుతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ భారత రాష్ట్ర సమితి తరపున ముత్తంగి లక్ష్మయ్య, యాలాల కిరణ్, హరి, శ్రీనివాసాచారి, బీట్లగో రాజు, కిరణ్, శ్రీనివాస్, రాములు తదితరులున్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో మునిగి వ్యక్తి మృతి

### నష్ట పరిహారం కోసం మృతదేహంతో బంధువుల నిరసన

### మృతదేహం కోసం 5,6 గంటలు శ్రమించిన పోలీసులు





**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,వేములపల్లి:** వ్యవసాయ బావిలో ఇరుక్కున్న మోటార్ ను తీయబోయి ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందిన సంఘటన వేములపల్లి మండలము లక్ష్మీదేవిగూడెం గ్రామం పరిధిలోని చలిచీమలపాలెం గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారంగా నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన బంటు సైదులు (37) ఆదివారం మధ్యాహ్నం లక్ష్మీదేవిగూడెం గ్రామ ఆవాస గ్రామమైన చలిచీమలపాలెం గ్రామానికి చెందిన చేన్నబోయిన విటల్ తన వ్యవసాయ బావిలో మోటర్ ఇర్క పట్టిందని దాన్ని తీసేందుకు సైదులును రమ్మని వెంటబెట్టుకొని బయలుదేరి వెళ్లాడు, బావి వద్దకు ఇరువురి చేరుకోగా విటల్ ఒడ్డున ఉండగా సైదులు బావిలోకి దిగి మోటార్ తీసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో బావిలోకి దిగిన సైదులు మోటార్ తీసేందుకు నీటిలో మునిగి తిరిగి పైకి రాలేదు దీంతో గమనించిన విటల్ స్థానికులకు సమాచారం అందించారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. దీంతో ఏఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి స్థానిక ఈతగాళ్లతో 5 నుంచి 6 గంటలపాటు బావిలో గాలించగా సైదులు మృతదేహం లభ్యమయింది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు చందు పదవ తరగతి చదువుతుండగా, చిన్న కుమారుడు శివ ఆరవ తరగతి చదువుతున్నాడు. అయితే మోటర్ ను తీయడానికి తీసుకువెళ్లిన విట్టల్ నష్ట పరహారం చెల్లించాలని మృతుని బంధువులు మృతదేహంతో చెన్నబోయిన విటల్ ఇంటి ముందు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు, మాడుగులపల్లి ఎస్ఐ ఎస్. కృష్ణయ్య లు తన సిబ్బందితో ముందస్తు జాగ్రత్తలు చేపట్టి న్యాయం జరిగే విధంగా చేస్తామని మృతుని బంధువులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు.

# జాతీయ రెజ్లింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన కైలాష్‌కిరణ్





గండిపేట్(క్రైం మిర్రర్): ఉత్తరాఖాండ్‌లో జరిగిన జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 92 కిలోల పోటీలలో మణికొండ క్వార్టర్స్ గొర్రె సునిలప్రభాకర్ల కుమారుడు కైలాష్‌కిరణ్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా బంధుమిత్రుల బృంద ఆదరణలో ఆప్యాయతతో మిఠాయిలు పంచుకుంటూ ఆనందగా ఆటపాటలతో వీధి పోడగునా టపాకాయలు పేల్చుతూ డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి సన్మానం చేశారు. మణికొండ యువజన బృందం ఠాకూర్ దీపక్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో సాయికిరణ్, భానుచందర్, బుద్దోల్ బాబు, అందె లక్ష్మణ్‌రావు, రాజు, శక్తిమన్, శ్రావణ్, ఆదిత్య, కార్తీక్, చోటులాల్‌సింగ్, అనిష్, నరేందర్, మహేష్, జ్ఞానేశ్వర్, భాను, మోక్షిత తదితరులున్నారు.



## నియోజక వర్గంలో ఎమ్మెల్యే పర్యటన...

**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల ఎమ్మెల్యే ప్రే మ్ సాగర్ రావు ఆదివారం నియోజకవర్గం లో పర్యటించారు,హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ఇంటర్నేషనల్ కొరమేను ఫిష్ పాండ్ సాంక్షన్ కావడంతో భూసేకరణ కోసం స్థలాన్ని పరిశీలించారు అలాగే ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులు ఉన్నారు. ఇంకా మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయి కుంటలో ఇండోర్ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తో పాటు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, పాల్గొన్నారు..హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ఇంటర్నేషనల్ కొరమేను ఫిష్ పాండ్ సాంక్షన్ కావడంతో భూసేకరణ కోసం స్థలాన్ని పరిశీలించారుఅనంతరం ఎమ్మెల్యే నివాసం లో ప్రెస్ మీట్ ఎర్పాటు చేశారు ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు మూడునెలల్లో ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

## బీఆర్‌ఎస్ సులేమాన్‌నగర్ డివిజన్ అధ్యక్షులుగా మహ్మద్ జహీరుద్దీన్



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం సులేమాన్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులుగా మహ్మద్ జహిరుద్దీన్ నియమితులైయ్యారు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోకజవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆదివారం నియామకపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో డివిజన్ పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీ అదినాయకులు కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, జిల్లా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ ముఖిద్‌చందా, పోరెడ్డి ధర్మారెడ్డి, అబ్దుల్ రెహమాన్, ఎండి సలీం, కరీం, నహాబాజ్ తదితరులున్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం



**గండిపేట్(క్రైం మిర్రర్):** మామిడిపల్లి శ్రీరామ్ కాలనీలోని శ్రీ బాలాజీ దేవాలయంలో కార్తీక మాస వనభోజనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. భక్త మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వాలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ అధ్యక్షులు గోస్కి యాదగిరి, అఖిల భారత యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మేడం బాబురావు, రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ సుధాకర్‌రావు, శ్రీరాంనగర్ కాలనీ కౌన్సిలర్ కెంచె లక్ష్మినారాయణ, బీఆర్‌ఎస్‌యూ మాజీ రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేశం, రాష్ట్ర చేనేత ఐక్యవేధిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్, మహబూబన్‌నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల వెంకన్న, సంగారెడ్డి జిల్లా అసోసియేట్ సీత వైద్య కిషోర్, రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మశాలి కుల బంధువుల మధ్య ఆనందాన్ని పంచుతూ వన భోజన కార్యక్రమం ద్వారా కుల బంధుత్వం, సామాజిక సంబంధాలు, బలపడ్డాయి. కార్యక్రమంలో శ్రీ మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం ప్రతినిధులు భావన ఋషి నగర శ్రీ మార్కండేయ ట్రస్ట్ ప్రతినిధులు కాశిగారి యాదగిరి, ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ,దొంత రాజు, బిర్రు రాధాకృష్ణ, సిరసాల నారాయణ, రాపోలు సత్తయ్య, యాంజల మహేష్ రాజ్,ఏర్వ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## గూడెం సత్యనారాయణ స్వామి ని దర్శించు కున్న ఎంపీ..

**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. దండపల్లి మండలం గూడెం రమాసత్యనారాయణ స్వామి వారిని ఆదివారము దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణకు ఆలయ అర్చకులు,అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన వంశీకృష్ణ.. మొట్టమొదటిసారిగా గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు, 1964 లో స్వయంభు వెలసిన స్వామి వారి ఆలయానికి లక్షల మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకోవడం గొప్ప విషయమన్నారు. కోరిన కోరికలు తీర్చే దేవుడిగా సత్యనారాయణ స్వామి విరజిల్లుతున్నారని అన్నారు, తెలంగాణలో మరో అన్నవరంగా పిలవబడుతున్న గూడెం సత్యనారాయణ స్వామివారి లయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అభిప్రాయం వ్యక్తం చేశారు

## ప్రజలంతా సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోవాలి

### మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్ సూచించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్, యువజన సంఘాల ప్రతినిధులు ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో ఇప్పటికే సమాచారం నమోదు చేసుకోని వారు సోమవారం తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు తమ కుటుంబ వివరాలు అందించాలన్నారు. లేని యడల పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 18005997575, 9440279049లో వివరాలను సమర్పించాలని కోరారు.

## పదవి విరమణ పొందిన ఆర్మీ సుబేదార్ కె ఆర్ శ్రీనివాసు కి సన్మానం

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయడం గొప్ప విషయమని ప్రముఖ సంఘ సేవకులు పవన్ కుమార్, కార్తీక్ పేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీలో సుబేదార్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కేఆర్ శ్రీనివాస్ ని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 నుండి 2024 వరకు వివిధ హోదాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన శ్రీనివాస్ సేవలను కొనియాడారు. అంకితభావంతో పనిచేసిన ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు కార్యక్రమంలో నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులను నైపుణ్యాలను వెలికి తీయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు తమలోని నైపుణ్యాన్ని వెలికి తీసినప్పడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఫిట్ ఫార్ములా సంస్థ ఆధ్వర్యంలో సలీమ్ అహ్మద్ నేతృత్వంలో మానసిక వికలాంగుల విద్యార్థులకు ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్‌లోని ఎంజీ పార్కులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ కె.శివసేనారెడ్డి, మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్, కౌన్సిలర్లు, పురుషోత్తం, రామకృష్ణారెడ్డి,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు మెరుగు జితేందర్, కిరణ్ కుమార్, శ్రీరాములు,మహమ్మద్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిస్తున్నాం

### నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలను తెలుసుకోని వాటికి పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. 17వ వార్డులోని మెయిన్ రోడ్డు నుంచి మార్కెట్ యార్డు వరకు విద్యుత్ దీపాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వీధి దీపాలు



వెలగకపోవడంతో స్థానికంగా మహిళలకు అనేక ఇబ్బందులు ఎదురైయ్యాయన్నారు. అంధాకరంలో బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్య తన దృష్టికి రావడంతో వెంటనే నూతన లైట్లను ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వ్యాపారస్తులు, లైన్‌మెన్ శ్రీకాంత్, రాజేష్ తదితరులున్నారు.

## ఆన్‌లైన్ నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి

### మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్ పద్ధతిని నిర్వహించాలని మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్ సూచించారు. శ్రీదేవి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, మణికొండ గార్డెన్స్ కమ్యూనటీహాల్‌లో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని కంప్యూటర్ ఆపరేట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 25-11-2024


# తమ స్థలంలో రోడ్డు నిర్మాణం ఎలా చేస్తారు





**మంత్రి జూపల్లి కష్ణారావు అండదండలతో తమకు మోసం జరుగుతుంది**

**పోలీసులు, టౌన్‌ప్లానింగ్ అధికారులను గుప్పిట్లో పెట్టుకోని కొనసాగిస్తున్న పనులు**

**తమకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం**

**కొండకళ్ల శ్రీకాంత్, కొండకళ్ల మణికాంత్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** తమ పట్టా భూమిలో... తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా తమకు చెందిన స్థలంలో భారీ పోలీసు బందోబస్తుతో జిహెచ్ఎంసి అధికారులు, మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి వరుణ్ నిర్మించిన నివాసాలకు అధికారులు దగ్గరుండి రోడ్డు నిర్మిస్తున్నారని బాధితులు కొండకల్ల శ్రీకాంత్ రెడ్డి, కొండకల్లా మణికాంత్ రెడ్డి లు ఆరోపించారు. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన కొండకళ్ల శ్రీకాంత్, కొండకళ్ల మణికాంత్‌లు ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తన పలుకుబడిని ఉపయోగించుకోని లా అండ్ ఆర్డర్, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులను గుప్పిట్లో ఉంచుకున్నాడని ఆరోపించారు. వారితో దగ్గరుండి పనులు చేయించడాన్ని వారు తీవ్రంగా ఆగ్రహించారు. అత్తాపూర్‌లో తమకు సంబంధించిన సర్వే నెంబర్ 94లో 2490.18 స్క్వేర్ యార్డ్స్ స్థలం ఉందన్నారు. దీని పక్కనే హైదర్‌గూడకు చెందిన బండారు నారాయణ స్థలం, దానికి ముందు మంత్రి జూపల్లి కష్ణారావుకు సంబంధించిన స్థలాలు ఉన్నాయన్నారు. వీరు ఇరువుకు కుమ్మక్కై తమ స్థలాన్ని కాజేందుకు కుట్రపన్నారన్నారు. తమ స్థలం నుంచి రోడ్డుకు అలాట్‌మెంట్ ఉందని ఇప్పుడే గిఫ్ట్ రూపంలో ప్రభుత్వానికి అందించాలని తమపై ఒత్తిడి తెచ్చారన్నారు. తాము భయపడి 555 గజాల స్థలాన్ని జీహెచ్ఎంసీకి గిఫ్ట్ రూపంలో సమర్పించామన్నారు. అనంతరం తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం అందలేదన్నారు. జీహెచ్ఎంసీ అధికారుల చుట్టు తిరిగిన ఏ ఒక్కరు తమను పట్టించుకోలేదన్నారు. తమకు అనుమానం కలిగి ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా స్థల వివరాలను సేకరించామన్నారు. అందులో ఉన్న నిజానిజాలు తమకు తెలిసిపోయాయన్నారు. కావాలనే తమను భయభ్రాంతులకు గురి చేసి తమ స్థలాన్ని రాయించుకున్నారని గుర్తించామన్నారు. సర్వే నెంబర్ 95లోని నిర్మాణానికి 40 ఫీట్లు వదలాల్సి ఉండగా వారు వదలకుండా కేవలం 20 ఫీట్లు వదిలారని మిగతా 20 ఫీట్లు తమ స్థలం నుంచి అందించేలా అనుమతులు తీసుకున్నారన్నారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా స్థలాన్ని ఎలా చూపిస్తారన్నారు. మోసపోయామని గ్రహించి 4 అక్టోబర్ 2024లో వెంటనే కోర్టులో కేసు వేశామన్నారు. డిసెంబర్ 9వ తేదీన ఇందుకు సంబంధించిన హియరింగ్ ఉందన్నారు. జూపల్లి కష్ణారావు తన పలుకుబడిని ఉపయోగించుకోని ఫేక్ ఆర్డర్ తీసుకోని రోడ్డు పనులను చేయిస్తున్నారన్నారు. దీనికి ప్రభుత్వ అధికారులు సైతం వత్తాసు పలుకుతున్నారన్నారు. పోలీసులు, అధికారులు రాత్రింబవళ్లు ఇక్కడే ఉండి గత మూడు రోజులుగా రోడ్డు పనులను చేయిస్తున్నారన్నారు. తమను సంప్రదించకుండా పనులు ఎలా చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు దాము ఉద్యమిస్తామన్నారు.

# తుక్కుగూడ మున్సిపాలిటీలో ఇదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**పర్మిషన్లు తీసుకునేది గోరంతా నిర్మాణం చేసేది కొండంత**

**చూసించుడనట్టుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ ధికారులు**








**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఇదేచ్చగా నిర్మాణలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చుడనట్టుగా వ్యవహరిస్తున్నారు ఇంటి నిర్మాణం చేయడానికి అనుమతులు తీసుకుంటున్నారు కాని అంజమతులు తీసుకున్న దానికంటే అదనంగా నిర్మాణం చేస్తున్నరు ఇంటి సెల్లర్ లను ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్నారు. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు, అనుమతులు ఇచ్చామా లేదా.. అని చేతులు దులుపుకుంటున్నారు తుక్కుగూడ మున్సిపాలిటీ లో ఇలా అక్రమ నర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని పలు అనుమానాలు వ్యక్తమాతున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తుని వదిలి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కొరుతున్నారు.



# శ్రీ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం



**చౌటుప్పల్,నవంబర్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో 4వ రోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన దంపతులు ఎర్ర్వ సురేష్ రమ్య శ్రీ దంపతులు వారి కుమారులు భార్గవ్ రాం, ధన దీపేష్,కుమార్తె సుజని అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి కుటుంబానికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామిని స్వాములు మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తూర్పునూరి నరసింహ గౌడ్,సన్నిధానం గురుస్వాములు చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్,పోల్దాస్ రాజు, కళ్లెం నాగరాజు గౌడ్, మరగొని గణేష్ గౌడ్,మేకల అనిల్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఉప్పునూతల నర్సింహ, మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్, మార్గం శేఖర్, చప్పిడి శేకర్ రెడ్డి,శివ,గంట నరేందర్ సాగర్, చెవగోని శ్రవణ్,శ్రీకాంత్, గుండు రాజు, తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం శ్రీ శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం లోని బైపాస్ రోడ్డు లో గల శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఖమ్మం కురుమ కుల సోదరుల ఆహ్వానం మేరకు శ్రీ బీరప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం కురుమ కుల సోదరులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆవరణంలో మొక్కలు నాటారు. కురుమ కుల సోదరులు ఉద్యోగ,రాజకీయ,ఆర్థికంగా ఎదగాలని ఐక్యమత్యంగా ఉంటే అన్ని సాధ్యం అవుతాయని బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. బీరప్ప స్వామి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.



## బంగారం డబుల్ హ్యాట్రిక్.. ఈసారి ఏకంగా ఎంత పెరిగిందంటే..

దేశంలో బంగారం ధరలు డబుల్ హ్యాట్రిక్ కొట్టాయి. వరుసగా ఆరో రోజూ పసిడి ధరలు భారీగా ఎగిశాయి. నేడు (నవంబర్ 23) పెరిగిన ధరలతో కొత్త మార్కులను తాకాయి. ఆగకుండా పెరుగుతున్న ధరలు పసిడి కొనుగోలుదారులను నిరాశకు గురి చేస్తున్నాయి.తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో ఈరోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.750 పెరిగి రూ.73,000 లను తాకింది. అదే విధంగా 24 క్యారెట్ల బంగారం రూ.820 ఎగసి రూ.79,640 వద్దకు చేరింది. చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాలలోనూ ఇదే స్థాయిలో బంగారం ధరలు బెంబేలిత్తించాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీ విషయానికి వస్తే ఇక్కడా పసిడి ధరలు భారీగా పెరిగాయి. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.750 పెరిగి రూ.73,150 వద్దకు చేరగా, 24 క్యారెట్ల పసిడి రూ.820 పెరిగి రూ.79,790 వద్దకు ఎగిసింది.

# హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌కు కొరత

## సెప్టెంబర్ క్వార్టర్‌లో 25 శాతం తక్కువ సరఫరా

**స్థూల లీజింగ్‌లో 25 శాతం క్షీణత**

**ప్రధాన నగరాల్లో 4 శాతం డౌన్**

**రియల్టీ కన్సల్టెంట్ వెస్టియన్ నివేదిక**



**హైదరాబాద్‌లో కార్యాలయ వసతులకు (ఆఫీస్ స్పేస్) సంబంధించి కొత్త సరఫరా 25 శాతం తగ్గి 4.10 మిలియన్ చదరపు అడుగులకు (ఎస్ఎఫ్‌టీ) పరిమితమైంది. స్థూల లీజింగ్ సైతం 25 శాతం తగ్గి 2.79 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది. దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన నగరాల్లోనూ కొత్త కార్యాలయ వసతుల సరఫరా జూలై%-%సెప్టెంబర్ కాలంలో 4 శాతం మేర తగ్గి 12.8 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది. ఇదే కాలంలో ఏడు నగరాల పరిధిలో ప్రైమ్ వర్క్‌స్పేస్ (ప్రధాన ప్రాంతాల్లో) స్థూల లీజింగ్ 17 శాతం పెరిగి 18.61 మిలియన్ ఎస్ఎఫ్‌టీలకు చేరింది. ఈ వివరాలను రియల్టీ కన్సల్టెంట్ 'వెస్టియన్' విడుదల చేసింది.**

**నగరాల వారీ వివరాలు..**

- బెంగళూరులో ఆఫీస్ స్పేస్ కొత్త సరఫరా 33 శాతం పెరిగి 3.60 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరింది. ఇక్కడ లీజింగ్ 84 శాతం పెరిగి 6.63 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది.
- ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో సరఫరా 360 శాతం అధికమై 2.3 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది. స్థూల లీజింగ్ 17 శాతం వృద్ధితో 1.49 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరింది.
- పుణెలో ఆఫీస్ వసతుల సరఫరా 26 శాతం తగ్గి 1.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది. ఇక్కడ ఆఫీస్ స్పేస్ లీజింగ్ 112 శాతం పెరిగి 2.33 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరింది.
- ముంబైలో కొత్త సరఫరా 0.90 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది. స్థూల లీజింగ్ 2 శాతం తగ్గి 2.25 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది.
- చెన్నైలో తాజా ఆఫీసు వసతుల సరఫరా 58 శాతం తగ్గి 0.5 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది. లీజింగ్ పరంగా పెద్ద మార్పు లేకుండా 2.01 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది.
- కోల్‌కతాలో గ్రేడ్%-%ఏ ఆఫీస్ స్పేస్ విభాగంలో సెప్టెంబర్ క్వార్టర్‌లో తాజా సరఫరా లేదు. ఆఫీస్ స్పేస్ లీజింగ్ 45 శాతం తక్కువగా 0.11 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది.
- బీఎఫ్ఎస్ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ ఆపరేటర్లు ఆఫీస్ స్పేస్ డిమాండ్ కీలక చోదకాలుగా ఉన్నట్టు వెస్టియన్ తెలిపింది.
- వేగంగా వృద్ధి చెందుతున్న భాగ్యనగరం

దేశ వ్యాప్తంగా ఆరు ప్రముఖ నగరాల్లో వేగంగా వృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్‌కు మొదటి స్థానం దక్కింది. పరిపాలన, సామాజిక ఆర్థిక అంశాలు, రియల్ ఎస్టేట్, మౌలిక వసతుల ఆధారంగా నైట్‌ఫ్రాంక్ ఇండియా ఈ విషయాన్ని ప్రకటించింది. వివిధ వృద్ధి అంశాల ఆధారంగా ఆరు ప్రధాన నగరాల పనితీరును నైట్‌ఫ్రాంక్ విశ్లేషించింది. "వీటిల్లో హైదరాబాద్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతోంది.

బలమైన మౌలిక వసతుల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ డిమాండ్ పెరగడం, అల్ట్రా హెచ్ఎన్ఐలు(అధిక ధనవంతులు), హెచ్ఐఎన్‌ల జనాభా పెరుగుదల, చురుకైన విధానాలు సామాజిక ఆర్థిక పరపతిని పెంచుతున్నాయి" అని నైట్‌ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. అద్భుతమైన నిపుణుల లభ్యత, వ్యాపార నిర్వహణకు ఉన్న అనుకూలతలతో బెంగళూరు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న రెండో నగరంగా నిలిచింది. ముంబై ఎప్పటి మాదిరే అన్ని అంశాల్లో స్థిరమైన పురోగతి చూపించింది. దేశ ఆర్థిక రాజధాని హోదాను కాపాడుకుంది. విడిగా చూస్తే గొప్ప మౌలిక వసతులు, పరిపాలన పరంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌కు టాప్ ర్యాంక్ దక్కింది. సామాజిక ఆర్థిక అంశాల పరంగా బెంగళూరు ముందంజలో ఉంది. రియల్ ఎస్టేట్ వృద్ధి పరంగా హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది.



## రియల్ ఎస్టేట్‌లో ఈక్విటీ పెట్టుబడుల జోరు

న్యూఢిల్లీ: రియల్ ఎస్టేట్ రంగంలో దేశంలో ప్రస్తుత సంవత్సరం ఈక్విటీ పెట్టుబడులు 49 శాతం పెరిగి 11 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని పరిశ్రమల సమాఖ్య సీఐఐ, రియల్టీ కన్సల్టెంట్ సీబీఆర్ఈ నివేదిక తెలిపింది. ఆస్తులకు బలమైన డిమాండ్ ఈ స్థాయి జోరుకు కారణమని వివరించింది.'2023లో ఈక్విటీ పెట్టుబడులు ఈ రంగంలో 7.4 బిలియన్ డాలర్లు. ఈక్విటీ మూలధన ప్రవాహం 2024 జనవరి%-%సెప్టెంబర్ మధ్య 8.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 46 శాతం వృద్ధిని నమోదు చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో 2024లో మొత్తం ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మొదటిసారిగా 10 బిలియన్ డాలర్లను అధిగమించి కొత్త రికార్డును నమోదు చేయబోతున్నాయి. నిర్మాణం పూర్తి అయిన ఆఫీస్ అసెట్స్‌లో పెట్టుబడుల పునరుద్ధరణ, రెసిడెన్షియల్ విభాగంలో స్థలాల కోసం బలమైన డిమాండ్‌తో ప్రస్తుత సంవత్సరం మొత్తం ఈక్విటీ పెట్టుబడులు 10%-%11 బిలియన్ డాలర్ల శ్రేణిలో ఉంటాయి.2024 జనవరి%-%సెప్టెంబర్ మధ్య పరిశ్రమ అందుకున్న నిధుల్లో విదేశీ ఇన్వెస్టర్ల వాటా 3.1 బిలియన్ డాలర్లు ఉంది. ఇందులో ఉత్తర అమెరికా, సింగపూర్ ఇన్వెస్టర్లు 85 శాతం సమకూర్చారు. సెబీ యొక్క ఎస్ఎం%-%ఆర్ఈఐటీ ఫ్రేమ్‌వర్క్‌తో ద్వితీయ శ్రేణి నగరాల్లో అధిక నాణ్యత గల చిన్న స్థాయి ఆస్తులు కూడా వ్యూహా త్మక మూలధన విస్తరణకు కొత్త మార్గాలను అందజేస్తాయి' అని నివేదిక వివరించింది.

## బీమా రంగంలోకి సెంట్రల్ బ్యాంక్

ముంబై: పీఎస్‌యూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. బీమా బిజినెస్‌లోకి ప్రవేశించేందుకు ఆర్‌బీఐ నుంచి అనుమతిని పొందింది. జనరాలి గ్రూప్‌తో భాగస్వామ్య ప్రాతిపదికన బీమాలోకి ప్రవేశించేందుకు గ్రీన్‌సిగ్నల్ లభించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ నిబంధనల ప్రకారం భాగస్వామ్య సంస్థ(జేవీ)కు తెరతీయనున్నట్లు తెలియజేసింది. ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ(ఎఫ్‌జీఐఐసీఎల్), ఫ్యూచర్ జనరాలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ(ఎఫ్‌జీఐఎల్ఐసీఎల్)లలో వాటాల కొనుగోలుకి సెంట్రల్ బ్యాంక్‌ను కాంపిటీషన్ కమిషన్(సీసీఐ) అక్టోబర్‌లోనే అనుమతించింది. రుణ సంక్షోభంలో చిక్కుకున్న ఫ్యూచర్‌ఎంటర్‌ప్రైజెస్(ఎఫ్ఈఎల్)కు చెందిన జీవిత, సాధారణ బీమా వెంచర్‌లో వాటా కొనుగోలుకి ఈ ఏడాది ఆగస్ట్‌లో విజయవంత బిడ్డర్‌గా ఎంపికైనట్లు సెంట్రల్ బ్యాంక్ పేర్కొన్న సంగతి తెలిసిందే..

## విద్యార్థులకు ఇండిగో ఆఫర్

న్యూఢిల్లీ, నవంబర్ 23: ఇండిగో.. విద్యార్థులకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. విమాన టికెట్‌పై 6 శాతం రాయితీతోపాటు 10 కిలోల అదనపు లగేజీకి అవకాశం ఇచ్చింది. కంపెనీ వెబ్‌సైట్, యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నవారికే ఆఫర్. విద్యార్థుల అకాడమి ఏడాదికి సంబంధించిన బుక్స్ అధికంగా ఉంటాయని, ఈ నేపథ్యంలో 10 కిలోల లగేజీ తీసుకుపోవడానికి అనుమతినిచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రత్యేక ఆఫర్ హైదరాబాద్‌తోపాటు గోవా, ముంబై, ఢిల్లీ, బెంగళూరుతోపాటు 80 రూట్లలో నుంచి నడిచే విమాన సర్వీసుల్లో అందుబాటులో ఉంటాయి. 12 ఏండ్లకు పైబడి స్కూల్/యూనివర్సిటీకి సంబంధించిన ఐడీ కార్డు ఉన్నవారికే ఈ ఆఫర్.






## ఎలక్ట్రిక్ వాహనాలకు పెద్దపీట: ఉత్తమ్

హైదరాబాద్: రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల సంస్థ ఆర్‌ఏపీ ఎకో మోటర్స్..తాజాగా 'ఈ-రాజా' ఆటోను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ ఆటోను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఎలక్ట్రిక్ వాహనాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, ఇలాంటి వాహనాల వల్లనే వాతావరణ కాలుష్యం తగ్గనున్నదన్నారు. ఈవీలను తయారు చేసే సంస్థలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు ప్రకటించారు. ఆర్‌ఏపీ ఎకో మోటర్స్ సీఈవో బాలకృష్ణన్ మాట్లాడుతూ..హైదరాబాద్‌లో ఉన్న ఆర్‌అండ్‌డీ సెంటర్‌లో తయారైన ఈ-రాజా ఆటో సింగిల్ చార్జింగ్‌తో 120 కిలోమీటర్ల నుంచి 140 కిలోమీటర్లు ప్రయాణించనున్నదన్నారు. నలుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ ఆటో గంటకు 50 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 3 గంట ల్లో ఈ ఆటో పూర్తిగా చార్జింగ్ అవుతుంది.


క్రైమ్ మిర్రర్

విలేకరులు కావలెను


క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

## బాలాజీ-రిత్విక్ జోడీకి టైటిల్

రొవెరెటో: భారత టెన్నిస్ ద్వయం ఎన్ శ్రీరామ్ బాలాజీ-రిత్విక్ చౌదరి ఇటలీలో జరిగిన ఏటీపీ చాలెంజర్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో భారత జోడీ.. 6-3, 2-6, 12-10తో ఫ్రాన్సిస్కో కాబ్రల్ (పోర్చుగ్రీస్)-థియో అర్రిబగె (ఫ్రెంచ్)ను ఓడించారు. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన భారత ద్వయం.. రెండో సెట్‌లో వెనుకంజ వేసినా నిర్ణయాత్మక మూడో సెట్‌లో పుంజుకుని టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు.




# ఐపీఎల్ వేలంలో రిషబ్ పంత్ నయా రికార్డ్..



### అయ్యర్లను వరించిన అదృష్టం

### ఐపీఎల్ చరిత్రలో రికార్డు ధర

### శ్రేయాస్‌కు 26.75 కోట్లు, వెంకటేశ్‌కు 23.75 కోట్లు

### ఐపీఎల్ మెగావేలం-2025

**ఐపీఎల్ రేంజ్ ఏందో మరోసారి తెలిసొచ్చింది. ప్రపంచంలో అత్యంత ధనిక లీగ్‌గా వెలుగొందుతున్న ఐపీఎల్‌లో క్రికెటర్లపై కనక వర్షం కురిసింది. జెడ్డా(సౌదీఅరేబియా) వేదికగా జరిగిన ఐపీఎల్ మెగావేలంలో దాదాపు అందరి అంచనాలకు అనుగుణంగానే రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ జాక్‌పాట్ కొట్టారు. ఢిల్లీ నుంచి బయటకు వచ్చిన పంత్‌ను ఏకంగా 27 కోట్లతో లక్నో కైవసం చేసుకుంది. సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రికార్డుయ్యింది. ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను 26.75 కోట్లకు పంజాబ్ దక్కించుకుంది. పంత్, అయ్యర్‌కు మధ్య కేవలం 25 లక్షల తేడానే. అసలు ఎవరి ఊహాకందని విధంగా కేకేఆర్ స్టార్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ 23.75కోట్లకు తిరిగి అదే జట్టు తీసుకోగా, అర్ష్‌దీప్‌సింగ్, యజువేంద్ర చాహల్ 18 కోట్లతో పంజాబ్ జట్టులోకి వచ్చారు. మహమ్మద్ షమీ..హైదరాబాద్‌కు రాగా, మియాభాయ్ సిరాజ్.. ఆర్‌సీబీ నుంచి గుజరాత్‌కు మారాడు. మొత్తంగా వేలం తొలి రోజే రికార్డులు బద్దలయ్యాయి.**

జెడ్డా: ఐపీఎల్ ప్రతిష్ఠ అంతకంతకూ పెరుగుతున్నది. బీసీసీఐకి కాసుల పంట పండిస్తున్న ఐపీఎల్ మరోమారు వేలం ద్వారా ప్రపంచానికి విలువేంటో చూపెట్టింది. ఆదివారం జరిగిన లీగ్ వేలం తొలి రోజే బాక్సాఫీస్ రికార్డులు బద్దలయ్యాయి. ఆక్షనీర్ మల్లికా సాగర్ నేతృత్వంలో జరిగిన వేలంలో పది ఫ్రాంచైజీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఇప్పటికే ఫ్రాంచైజీలు రిటైన్ ద్వారా కొంత మంది క్రికెటర్లను తీసుకోగా, మిగిలిన వారి కోసం వేలంలోకి ప్రవేశించాయి. మొదటి రోజు వేలంలో మొత్తం 84 మంది ప్లేయర్లు రాగా ఇందులో 72 మందిని వేర్వేరు జట్లు కొనుగోలు చేయగా, 12 మంది అన్‌సోల్డ్‌గా మిగిలారు. రెండో రోజు సోమవారం మిగిలిన ప్లేయర్లు వేలంలోకి రానున్నారు. ఇందులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లతో పాటు అన్‌సోల్డ్‌గా నిలిచిన ప్లేయర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.




#### అయ్యర్స్ అదుర్స్

కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ వేలంలో హాట్‌కేకులా మారాడు. తొలి నుంచి పంజాబ్, ఢిల్లీ..అయ్యర్‌ను దక్కించుకునేందుకు ఆసక్తి కనబరిచాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు ఎవరికీ అవకాశం ఇవ్వకుండా పోటీని నడిపించాయి. ఒకరిని మించి ఒకరు పెంచుకుంటూ పోవడంతో ఐపీఎల్‌లో అత్యధిక ధర రికార్డు (స్టార్క్-24.75కోట్లు)ను అయ్యర్ దాటేశాడు. ఆఖరి వరకు ఢిల్లీ పోటీపడ్డా పంజాబ్ 26.75 కోట్లతో తమ వశం చేసుకుంది.




రిటెన్షన్‌లో కేకేఆర్ వదులకున్న వెంకటేశ్ కోసం వేలంలో ఊహించని రీతిలో పోటీ ఏర్పడింది. మొదటి నుంచే లక్నో, కేకేఆర్ తమ ప్రయత్నాలు ప్రారంభించగా, మధ్యలో ఆర్‌సీబీ వచ్చింది. దీంతో అయ్యర్ రేటు ఒక్కసారిగా 14 కోట్లకు చేరుకోగా, ఆర్‌సీబీ తప్పుకోగా, కేకేఆర్ తమ ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. అయితే మళ్లీ ఆర్‌సీబీ..మొగ్గుచూపగా ధర అంతకంతకూ పెరుగుతూ పోయింది. ఒక దశలో పోటీ రసవత్తరంగా సాగింది. చివర్లో కేకేఆర్ 23.75 కోట్లతో తిరిగి తమ జట్టులోకి తీసుకుంది. గత సీజన్‌లో కోల్‌కతా ఐపీఎల్ టైటిల్ గెలువడంలో అయ్యర్ కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. శ్రేయాస్ నిష్క్రమణతో వెంకటేశ్.. కేకేఆర్‌కు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి.

#### అర్ష్‌దీప్‌తో మొదలై

ఆదివారం ఐపీఎల్ మెగావేలం-2025 యువ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్‌తో మొదలైంది. అర్ష్‌దీప్‌ను తమ సొంతం చేసుకునేందుకు ఢిల్లీ, చెన్నై పోటీలోకి వచ్చాయి. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌ను భారత్ దక్కించుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సింగ్ కోసం ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. ఒక దశలో గుజరాత్, ఆర్‌సీబీ కూడా రేసులోకి వచ్చాయి. అనూహ్యంగా హైదరాబాద్ 15.75 కోట్లతో బిడ్ వేసింది. ఇక హైదరాబాద్‌కే అనుకున్న తరుణంలో పంజాబ్..రైట్ టు మ్యాచ్ కింద 18 కోట్లతో అర్ష్‌దీప్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

రికార్డు ధర పలుకుతాడనుకున్న రాహుల్ 14 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ కైవసం చేసుకుంది. ఇక సీనియర్ స్పిన్నర్ చాహల్‌ను 18 కోట్లతో పంజాబ్ కింగ్స్ తమ జట్టులోకి తీసుకుంది. ఆర్‌సీబీ స్పీడ్‌స్టర్ సిరాజ్ 12.25 కోట్లతో గుజరాత్ సరసన చేరాడు. సీనియర్ పేసర్ షమీ 10కోట్లతో హైదరాబాద్‌కు రాగా, 15.75 కోట్లతో బట్లర్ గుజరాత్‌కు మారాడు. స్టార్క్ ఈసారి 11.75 కోట్లతో ఢిల్లీ జట్టులో చేరాడు. ఇషాన్‌కిషన్‌ను 11.25 కోట్లతో హైదరాబాద్ దక్కించుకుంది. జితేశ్‌శర్మ(11.00), హాజిల్‌వుడ్(12.50 కోట్లు), సాల్ట్(11.05 కోట్లు) ఆర్‌సీబీ సొంతం చేసుకుంది.

పంత్ కోసం హోరాహోరి

అదృష్టం అంటే రిషబ్ పంత్‌దే. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చావు కోరల్లో నుంచి బయటపడ్డ పంత్ తన రీఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. ఢిల్లీతో తెగదెంపులు చేసుకుని వేలంలోకి వచ్చిన పంత్‌కు అనుకున్నట్లే రికార్డు ధర పలికింది. లక్నో, ఆర్‌సీబీ, లక్నో జట్లన్నీ పంత్ కోసం పోటీపడ్డాయి. ఒకానొక దశలో ఢిల్లీ ఆర్‌టీఎమ్ ద్వారా తీసుకునేందుకు ప్రయత్నించినా..లక్నో 27 కోట్లతో పంత్‌ను తమ ఖాతాలో వేసుకుంది.



# పెర్త్ మన గుప్పిట్లో..

### విజయానికి 7 వికెట్ల దూరంలో భారత్

### యశస్వి జైస్వాల్ శతక గర్జన

### ఆసీస్ విజయలక్ష్యం 534.. ప్రస్తుతం 12/3

### 16 నెలల తర్వాత టెస్టులలో కోహ్లీ సెంచరీ

### బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ



**స్వదేశంలో కివీస్ చేతిలో దారుణ పరాభవం ఎదుర్కొని తీవ్ర ఒత్తిడిలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఘన విజయంతో ఆరంభించేందుకు అద్భుత అవకాశం! పెర్త్ టెస్టులో ఇది వరకే పాగా వేసిన బుమ్రా సేన.. మూడో రోజు ఆల్‌రౌండ్ ఆటతో మ్యాచ్‌ను పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకుంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను కొనసాగిస్తూ ఆస్ట్రేలియా గడ్డపై ఆడుతున్న తొలి టెస్టులోనే భారీ సెంచరీ నమోదుచేయగా 16 నెలల విరామం తర్వాత తనకెంతో ఇష్టమైన ప్రత్యర్థిపై కింగ్ కోహ్లీ శతక గర్జన చేశాడు. ఈ ఇద్దరి శతకాలతో భారత్.. ఆతిథ్య జట్టు ఎదుట 534 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. కొండంత లక్ష్యాన్ని చూసి ఆదిలోనే బెదిరిన కంగారూలు.. మూడు ఓవర్ల వ్యవధిలో 3 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. బుమ్రా, సిరాజ్ వికెట్ల వేట మొదలెట్టి ఆతిథ్య జట్టును కంగారెత్తించారు. ఇక ఏదైనా అత్యద్భుతం జరిగితే తప్ప పెర్త్‌లో ఆసీస్ ఓటమి దాదాపు ఖాయం! భారత బౌలర్లు ఇదే జోరు కొనసాగిస్తే నాలుగో రోజే పెర్త్.. టీమ్‌ఇండియా సొంతమవడం పెద్ద కష్టమేమీ కాదు.**

పెర్త్: భారత్, ఆస్ట్రేలియా మధ్య పెర్త్‌లో జరుగుతున్న తొలి టెస్టులో టీమ్‌ఇండియా విజయానికి బాటలు వేసుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి ఎదుట 534 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపిన బుమ్రా సేన.. మూడోరోజు ఆఖర్లో బంతితో కంగారూలకు దెబ్బకొట్టి మ్యాచ్‌పై పట్టు బిగించింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 3 కీలక వికెట్లు కోల్పోయి 12 పరుగులు మాత్రమే చేయగా ఇంకా రెండ్రోజులు మిగిలిఉన్న ఆటలో ఆ జట్టు 522 రన్స్ చేయాల్సి ఉంది. బుమ్రా (2/1) మరోసారి కంగారూలను ఆదిలోనే దెబ్బతీశాడు. అంతకుముందు రోజంతా బ్యాటింగ్ చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను 487/6 వద్ద డిక్లేర్ చేసింది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (297 బంతుల్లో 161, 15 ఫోర్లు, 3 సిక్సర్లు) భారీ శతకంతో మెరవగా ఏడాదిన్నర తర్వాత విరాట్ కోహ్లీ (143 బంతుల్లో 100 నాటౌట్, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) టెస్టులలో 30వ శతకాన్ని పూర్తిచేశాడు. తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి (27 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకట్టుకున్నాడు.

#### జైస్వాల్ మరో భారీ ఇన్నింగ్స్..

ఓవర్ నైట్ స్కోరు 172/0తో మూడో రోజు ఆట ఆరంభించిన భారత్ అదే నిలకడను కొనసాగించింది. స్టార్క్ రెండో ఓవర్లోనే ఓపెనర్లిద్దరూ తలా ఓ ఫోర్ కొట్టగా హాజిల్‌వుడ్ ఓవర్లో కీపర్ మీదుగా అద్భుతమైన సిక్సర్‌తో జైస్వాల్ ఆస్ట్రేలియా గడ్డపై ఆడుతున్న మొదటి టెస్టులోనే శతకాన్ని నమోదుచేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన అతడు రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం సత్తా చాటాడు. టెస్టులలో అతడికి ఇది నాలుగో శతకం. మరోవైపు సెంచరీ దిశగా సాగుతున్న కేఎల్ రాహుల్ (176 బంతుల్లో 77, 5 ఫోర్లు).. స్టార్క్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ అలెక్స్ కేరీకి క్యాచ్ ఇవ్వడంతో 201 పరుగుల తొలి వికెట్ రికార్డు భాగస్వామ్యానికి తెరపడింది. రాహుల్ నిష్క్రమించినా జైస్వాల్.. దేవ్‌దత్ పడిక్కల్ (25)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జైస్వాల్‌ను ఔట్ చేసేందుకు కమిన్స్ పదే పదే బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. అయితే లంచ్ విరామం తర్వాత హాజిల్‌వుడ్ వేసిన ఓవర్ తొలి బంతికే పడిక్కల్.. స్లిప్స్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. 150 పరుగుల మార్కును దాటిన తర్వాత జైస్వాల్.. మిచెల్ మార్ష్ ఓవర్లో కట్‌షాట్ ఆడబోయి బ్యాక్‌వర్డ్ పాయింట్ వద్ద స్మిత్ చేతికి చిక్కడంతో అతడి చిరస్మరణీయ ఇన్నింగ్స్ ముగిసింది.

#### కింగ్ ఈజ్ బ్యాక్..

గత కొంతకాలంగా టెస్టులలో విఫలమవుతూ 'ఇక రిటైరైతేనే బెటర్' అన్న విమర్శలు ఎదుర్కొంటున్న కింగ్ కోహ్లీ.. తనలో పరుగుల దాహం ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపించాడు. ఆసీస్ గడ్డపై ఏడో శతకంతో సత్తాచాటాడు. పెర్త్ టెస్టుకు ముందు ఈ ఏడాది ఒక్కటంటే ఒక్కటే హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ.. జైస్వాల్, రాహుల్ ఇచ్చిన శుభారంభాన్ని సద్వినియోగం చేసుకుని టెస్టులలో 31వ శతకాన్ని పూర్తిచేసుకున్నాడు. ఆస్ట్రేలియాపై అతడి ఇది 9వ సెంచరీ కాగా వారి గడ్డపై ఏడోది, పెర్త్‌లో రెండో శతకం. పంత్ (1), జురెల్ (1) వరుస ఓవర్లలో నిష్క్రమించడంతో భారత ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించే బాధ్యతను కోహ్లీ తీసుకున్నాడు. వాషింగ్టన్ సుందర్ (29)తో కలిసి ఆసీస్ బౌలర్లకు పరీక్ష పెట్టిన విరాట్.. ఒక్కో పరుగు జతచేస్తూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. టీ విరామం తర్వాత కమిన్స్ ఓవర్లో మూడు పరుగులు తీసి అర్ధ శతకం పూర్తిచేశాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.